## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.రాజశేఖర్ రెడ్డి

## రిట్ పిటిషన్ నెంబరు.63/2015

**ఉత్తర్వు:**

పిటిషనర్ల తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు మరియు పంచాయితీ రాజ్ , రెవెన్యూ ఇంకా హోంశాఖ తరపున విద్యావంతులైన ప్రభుత్వ న్యాయవాదుల వాదనలను విన్నాము.

2. ఈ రిట్ పిటిషనులో రిజిస్ట్రేషన్ నంబర్లు టియస్ .02 యుఏ 0997, టియస్02 యుఏ 0996, ఎపి 15 టిఏ 8894మరియు ఎ.పి.15 వై 6307, ఏపి.15 టిఏ 8900 మరియు ఏపి.15 టిఏ 8901, కలిగిన పిటిషనర్ల వాహనలైన ట్రాక్టరు –ట్రైలర్లను మూడో ప్రతివాది నిబంధనలకు విరుద్ధంగా స్వాధీన పర్చుకున్నాడని, సదరు స్వాధీనం చట్టవిరుద్ధం మరియు నిరంకుశ చర్య అని పిటిషనర్ల ఆరోపణ.

3. స్వాధీనతాధికారం కలిగిన జి .ఓ.నంబరు.186 తేది.17-12-2013లో తవ్వకం ఇంకా ఇసుక రవాణా విషయంలో మునుపటి రూల్స్ క్రమబద్ధం చేయబడ్డాయనడంలో ఎలాంటి వివాదము లేదు.

4. జి.ఓ.యం.యస్. నంబరు .186 తేది. 17-12-2013లో ప్రకటించబడ్డ సవరించిన రూల్స్ లో తొలిసారి మరియు రెండోసారి తనిఖీల్లో అక్రమ రవాణా నేరారోపణలపై జరిమానా విధించేలా నిబంధన పొందుపరచబడింది , మరియు ఆ తర్వాత , అందులో స్పష్టంగా నిర్దేశించిన నిబంధనల కనుగుణంగా వాహనాన్ని జప్తు చేసుకునే విధానాన్ని వివరంగా చెప్పబడింది . ఇంతే కాదు , స్వాధీన పర్చుకొరడానికి ప్రయత్నించే కేసుల్లో కూడా , వాహనాన్ని స్వాధీన పర్చుకున్న అధికారి , రూల్ 9-క్యూ

(6) ప్రకారం ఆ వాహనాన్ని విడుదల చేసే అధికారం కలిగి ఉన్నాడు , సమర్ధత న్యాయస్థానం ఆదేశించిన వెంటనే తను వాహనాన్ని సమర్పించగలనని వాహన యజమాని బాండు రాసి ఇచ్చిన పక్షంలో . అక్రమ రవాణా చేయడానికి వాహనం గనక తనిఖీల్లో మూడు లేక నాలుగు సార్లకన్నా అధికంగా నేరాలు చేసినప్పుడు దాన్ని స్వాధీన పరచుకోవడానికి ప్రొసీడింగులు దాఖలు చేయవచ్చు.

5. సవరించిన రూల 9 – క్యూ (1)(i) మరియు (ii) అందులోని భాగమైన రూల్ 9–క్యూ (6) దృష్ట్యా వాహనాలు స్వాధీన పర్చుకున్న అధికారికి దరఖాస్తులు దాఖలు చేసుకునేందుకు అనుమతిస్తున్నాము. సదరు అధికారి దరఖాస్తులు అందిన తేది నుంచి మూడు రోజుల్లోగా అక్రమ రవాణా చేయడానికి వాహనాలను వినియోగించడం తొలిసారిగా లేక రెండోసార అన్న విషయం పరిశీలించాలి; ఆ తర్వాత నిర్ధేశించిన ప్రకారం జరిమానా చెల్లింపుతో వాహనాలను విడుదల చేసే విషయాన్ని పరిశీలించాలి. ఒకవేళ, అందుకు భిన్నంగా , వాహనాలు గనక మూడు , లేక నాలుగు సార్లు అక్రమ రవాణాకు వినియోగించి ఉన్నట్లయితే , సంబంధిత అధికారి వాహనాలను విడుదల చేసే విషయాన్ని రూల్–9 క్యూ(6) ప్రకారం పరిశీలించి , వాహనాల యజమానులు వాహనాలను స్వాధీన పర్చుకున్న అధికారులు సూచించే సమర్ధత న్యాయస్థానం ఆ వాహనాలను సమర్పించాలని ఆదేశించినప్పుడు తీసుకురా గలమన్న పూచీ పత్రాలు సమర్పించినపుడు ఆ వాహనాలను విడుదల చేయాలి.

6. ఉత్తర్వులు వెలువరించడానికి సంబంధించి యావత్తు అభ్యాసం పిటిషనర్లు దరఖాస్తులు సమర్పించిన తేది నుంచి మూడు రోజుల్లోగా ముగించాలి ; మరియు రూల్ 9 (క్యూ) (i) పరిధిలోకి వచ్చే అభియోగాల పైన నిర్ధేశించిన ప్రకారం జరిమానా చెల్లింపు జరిగిన తర్వాతే వాహనాలను విడుదల చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడమైనది ; మరియు ఇతర అభియోగాలలో రూల్స్ లోని , రూల్ 9 (క్యూ) (6) ప్రకారం బాండ్ సమర్పించాలి . ఇదే విధమైన ఉత్తర్వులు డబ్ల్యు.పి.నెంబరు. 15938/2014 లో తేదీ.11–06–2014న వెలువడ్డాయి.

7. ఆ ప్రకారంగా , రిట్ పిటిషన్ పరిష్కరించడమైనది .ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి ముగించడమైనది..

**న్యాయమూర్తి ఎ.రాజ శేఖర్ రెడ్డి**

తేదీ: 07.01.2015